ప్రజాశక్తి

సోమవారం 22 డిసెంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

తొలి టి 20 భారత్‌దే

విజయానందంలో భారత మహిళా క్రికెటర్లు

- శ్రీలంకపై సత్తాచాటిన మహిళా క్రికెటర్లు
- 8 వికెట్ల తేడాతో గెలుపు
- చలిలోనూ భారీగా తరలొచ్చిన క్రీడాభిమానులు

122 పరుగుల మిగతా 2లో..

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ద్వైపాక్షిక సిరీస్‌లో భాగంగా ఆదివారం విశాఖలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన తొలి టి20లో భారత మహిళల జట్టు శ్రీలంకపై 8 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో సమిష్టిగా రాణించిన భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్ చేయడంతో శ్రీలంక బ్యాటర్లు పరుగులు తీయడానికి ఇబ్బంది పడ్డారు. నిర్ణీత 20 ఓవర్లలో శ్రీలంక 6 వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది. శ్రీలంక బ్యాటర్లలో విష్మి గుణరత్నే 39 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, హర్షిత సమరవిక్రమ 21 పరుగులతో ఫరవాలేదనిపించింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ, క్రాంతి గౌడ్మరియు, శ్రీ చరణి తలో వికెట్ తీసి లంకను కట్టడి చేశారు. ఆరంగేట్రం చేసిన వైష్ణవి శర్మ తన 4 ఓవర్లలో కేవలం 16 పరుగులు మాత్రమే ఇచ్చి ఆకట్టుకుంది.

జెమిమా అర్ధశతకం.. సునాయాస ఛేదన

షాట్ కొడుతున్న భారత క్రీడాకారిణి

టిడిపి జిల్లా అధ్యక్షుల నియామకం

విశాఖకు చోడే పట్టాభిరామ్, అనకాపల్లికి తాతయ్యబాబు

పట్టాభిరామ్

తాతయ్యబాబు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షునిగా చోడే వెంకట పట్టాభిరామ్, అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా బత్తుల తాతయ్యబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధిష్టానం వారి పేర్లను అధికారికంగా ఆదివారం ప్రకటించింది. పట్టాభిరామ్ టిడిపి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా 2013-18 మధ్య రెండు పర్యాయాలు పనిచేశారు. 2007లో ఆయన జివిఎంసి కార్పొరేటర్ పదవికి ఎనిమిదో వార్డు నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కౌన్సిల్‌లో టిడిపి ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. ప్రస్తుతం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయన స్వస్థలం కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం ఎండగండి గ్రామం. ఇంజనీరింగ్ చేశారు. ఉద్యోగరీత్యా 1983లో విశాఖపట్నం వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. పట్టాభిరామ్ అధ్యక్షునిగా నియమితులైన మిగతా 2లో..

ఉత్సాహంగా 'సండేస్ ఆన్ సైకిల్'

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ: ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ పిలుపు మేరకు వాల్తేరు డివిజన్‌లో ఆదివారం విశాఖ బీచ్ రోడ్డులో 'సండేస్ ఆన్ సైకిల్' ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ పథకం ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెన్నేటి పార్క్ నుండి వైజాగ్ వ్యూ పాయింట్ వరకు ర్యాలీ చేపట్టారు. ర్యాలీకి డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్‌బోహ్రా నాయకత్వం వహించారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు రంతిదేవ్ సాహూ, ఎన్.ఉష దీన్ని సమన్వయం చేశారు.

ముగిసిన ఆల్ ఇండియా డిఆర్ఎం కప్

వార్త 2లో..

సంక్రాంతికి పిఆర్‌సి ప్రకటించాలి

వార్త 8లో..

జీవాలకు సొంత వైద్యమే దిక్కు

వార్త 6లో..

అనకాపల్లిలో పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

వాడవాడలా పల్స్‌పోలియో

భావి జీవితానికి రెండు చుక్కలు : కలెక్టర్ విజయకృష్ణన్

వార్తలు 7లో..

పౌరుల బీమా రక్షణకు కృషి

సెమినార్‌లో మాట్లాడుతున్న పద్మ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు నిండే నాటికి అంటే 2047కు ప్రతి పౌరునికీ బీమా రక్షణ కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వాలు, సంస్థలు కృషి చేయాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. ముంబయిలోని ఇన్సూరెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ అయిన 'వైజాగ్ ఇన్సూరెన్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ' ఆధ్వర్యంలో శనివారం ఎంవిపి.కాలనీలోని ఐక్యత భవన్‌లో 'ఇన్సూరెన్స్ ఫర్ ఆల్ బై 2047' అనే అంశంపై జాతీయస్థాయి సెమినార్ నిర్వహించారు. దీనికి ముఖ్య వక్తగా హాజరైన రిటైర్డ్ ఎకనామిక్ ప్రొఫెసర్ కె.పద్మ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఇంకా బీమా రక్షణ అందరికీ చేరువ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను వంద శాతం అనుమతిస్తున్నారని చెప్పారు. ప్రజలలో కొనుగోలు శక్తి పెరిగినప్పుడే బీమా ఫలాలు సామాన్యులకు అందుతాయని ఆమె పేర్కొన్నారు. చిన్న మొత్తాల పొదుపును ప్రోత్సహించేలా చర్యలు ఉండాలని సూచించారు. అనంతరం వైజాగ్ ఇనిస్టిట్యూట్ కార్యదర్శి ఎవిఆర్.కృష్ణమూర్తి మాట్లాడుతూ.. 69 ఏళ్లుగా ఎల్ఐసి బీమా రక్షణ కల్పిస్తోందని, అయితే అది గ్రామీణ ప్రాంతాలకు మరింత చొచ్చుకుపోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కూడు, గూడు, గుడ్డ తర్వాత అత్యంత ఆవశ్యకమైనది బీమానేనని, ఇది సాధ్యం కావాలంటే నిరుద్యోగం తొలగి, ప్రజల చేతిలో డబ్బు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఎల్ఐసి మేనేజర్ డి.రామారావు మాట్లాడుతూ బీమా ప్రాముఖ్యతను వివరించడంలో యువతను ప్రధానంగా లక్ష్యం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ బీమా రక్షణ కల్పించేలా ప్రణాళికలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా కౌన్సిల్ మెంబర్ డివిఎస్‌వై.శర్మ, వైస్ ఛైర్మన్ ఎస్ఎస్.మూర్తి, ట్రెజరర్ అందే సుబ్బారావు, పూర్ణిమ, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కామేశ్వరి, జి.వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. రిటైర్డ్ ఉద్యోగి బిఎల్.నారాయణ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీమా ఉద్యోగులు, ఏజెంట్లు, రిటైర్డ్ సిబ్బంది పాల్గొని సెమినార్‌ను విజయవంతం చేశారు.

మొదటి పేజీ తరువాయి..

తొలి టి 20 భారత్‌దే

లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ మరో 5.2 ఓవర్లు మిగిలి ఉండగానే కేవలం 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. జెమీమా రోడ్రిగ్స్ ధాటిగా ఆడి కేవలం 44 బంతుల్లో 69 పరుగులతో అజేయంగా నిలిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. తన ఇన్నింగ్స్‌లో పలు ఆకర్షణీయమైన బౌండరీలతో అలరించింది. ఓపెనర్ స్మృతి మంధాన 25 పరుగులతో మంచి ఆరంభాన్ని ఇచ్చింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 15 పరుగులు చేసి జెమీమాతో కలిసి మ్యాచ్‌ను ముగించింది. ఈ విజయంతో భారత మహిళా జట్టు ఇటీవల వన్డే ప్రపంచకప్ గెలిచిన ఊపును టి20 ఫార్మాట్‌లోనూ కొనసాగించింది. సిరీస్‌లో రెండో మ్యాచ్ మంగళవారం ఇదే మైదానంలో జరగనుంది.

4000 పరుగులు పూర్తి చేసిన స్మృ మంధాన

భారత మహిళా క్రికెట్ స్టార్, ఓపెనర్ స్మృతి మంధాన అంతర్జాతీయ టి 20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఆమె తన కెరీర్‌లో 4000 పరుగుల మైలురాయిని అధిగమించారు. అంతర్జాతీయ మహిళా టీ20ల్లో ఈ ఘనత సాధించిన మొట్టమొదటి భారతీయ క్రీడాకారిణిగా ఆమె రికార్డు సృష్టించారు. ప్రపంచవ్యాప్తంగా న్యూజిలాండ్ స్టార్ సుజీ బేట్స్ తర్వాత ఈ మార్కును చేరుకున్న రెండో మహిళా క్రికెటర్‌గా ఆమె నిలిచారు. పురుషుల క్రికెట్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి ఆటగాళ్లు మాత్రమే 4000 పరుగుల మార్కును దాటగా ఇప్పుడు స్మృతి కూడా ఆ దిగ్గజాల జాబితాలో చేరడం విశేషం.

అనాథ బాలలకు క్రికెట్ మ్యాచ్ చూసే ఛాన్స్ : సీపీ ఉదారత

విశాఖ నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తన ఉదారతను చాటుకున్నారు. నగరంలోని వివిధ స్వచ్ఛంద సంస్థల్లో ఆశ్రయం పొందుతున్న 65 మంది అనాథ బాలబాలికలకు అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించే గొప్ప అవకాశాన్ని కల్పించారు. పిల్లలకు ఉచితంగా మ్యాచ్ పాస్‌లు అందజేయడమే కాకుండా కమిషనర్ స్వయంగా స్టేడియంలో వారిని కలిసి ముచ్చటించారు. టీవీల్లో మాత్రమే చూసే క్రికెట్ క్రీడను కళ్లెదుట చూడటంతో పిల్లల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

హోరెత్తిన స్టేడియం

స్టేడియంలోని ప్రతి మూల నుండి "ఇండియా.. ఇండియా" అనే నినాదాలు మిన్నంటాయి. స్మృతి మంధాన ఫోర్ కొట్టినప్పుడల్లా అభిమానులు సీట్లలోంచి లేచి కేరింతలు కొట్టారు. జెమీమా తన ట్రేడ్‌మార్క్ షాట్లతో బౌండరీలను బాదుతుంటే స్టేడియం కరతాళ ధ్వనులతో మార్మోగింది. ముఖ్యంగా వైజాగ్ ప్రేక్షకులు చూపించిన ఉత్సాహం ఆటగాళ్లలో మరింత జోష్ నింపింది. చలిలోనూ ఈ మ్యాచ్‌ను చూసేందుకు భారీగా క్రీడాభిమానులు తరలిరావడం విశేషం.

టిడిపి జిల్లా అధ్యక్షుల నియామకం

సంగతి తెలియడంతో ఆయన అభిమానులు హర్షం వ్యక్తపరిచారు. పట్టాభిరామ్ సీనియర్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్య అనుచరులలో ఒకరు. అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా మరోసారి తాతయ్యబాబు నియమితులయ్యారు. బుచ్చయ్యపేట మండలం వడ్డాదికి చెందిన ఆయన ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేస్తున్నారు. తొలి నుంచీ పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు.

క్రెడాయ్ వేదికపై జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తదితరులు

క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పోకు స్పందన

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ: విశాఖపట్నంలో నిర్వహించిన 11వ క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పోకు డెవలపర్లు, కొనుగోలుదారుల నుంచి అనూహ్య స్పందన లభించింది. బీచ్‌రోడ్డు గాదిరాజు ప్యాలెస్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు జరిగిన ఈ ఎక్స్‌పోను 14 వేల మందికిపైగా సందర్శించారు. తొలిసారి ఇళ్లు కొనుగోలు చేసేవారు, పెట్టుబడిదారులు, ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాంతానికి చెందిన ప్రముఖ డెవలపర్లు 850కు పైగా నివాస, వాణిజ్య ప్రాజెక్టులను ప్రదర్శించారు. గృహ రుణాలు, ఇతర సేవల కోసం బ్యాంకులు, అనుబంధ సంస్థలు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ, ఇటీవల విశాఖలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా విస్తరిస్తోందన్నారు. క్రెడాయ్ విశాఖపట్నం అధ్యక్షుడు ఇ.అశోక్‌కుమార్ మాట్లాడుతూ, భారీ సందర్శకుల హాజరు, నాణ్యమైన విచారణలు, తక్షణ బుకింగ్‌లు, అనంతర సైట్ విజిట్లతో ఎక్స్‌పో అంచనాలను మించిన విజయాన్ని సాధించిందన్నారు. కేతన్ గార్గ్ తీసుకువచ్చిన వేగవంతమైన ప్లాన్ అనుమతులు, ఈ రంగానికి కొత్త ఊపునిచ్చాయని క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ వి ధర్మేందర్ చెప్పారు. ముగింపు కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన ప్రతిభావంతులైన బి.ఆర్క్ విద్యార్థులకు బి.ఆర్. రాజు మెమోరియల్ అవార్డ్స్ 2025ను ప్రదానం చేశారు. వాక్-ఇన్ సందర్శకుల్లో ఒకరు హంసా హోండా స్పాన్సర్ చేసిన హోండా యాక్టివా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని బంపర్ డ్రా బహుమతిగా గెలుచుకున్నారు. ఎక్స్‌పో కన్వీనర్ సిహెచ్. గోవింద రాజు, క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బయన శ్రీనివాసరావు మాట్లాడారు.

ముగిసిన ఆల్ ఇండియా డిఆర్ఎం కప్

విజేతగా శ్రీధర్ స్పోర్టింగ్ క్లబ్

విజేతగా నిలిచిన శ్రీధర్ స్పోర్టింగ్ జట్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ: విశాఖపట్నంలోని వాల్తేర్ రైల్వే ఫుట్‌బాల్ స్టేడియం వేదికగా గత వారం రోజులుగా ఉత్సాహంగా సాగిన 'ఆల్ ఇండియా డీఆర్ఎం కప్ ఆహ్వానాత్మక ఫుట్‌బాల్ టోర్నమెంట్' ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో శ్రీధర్ స్పోర్టింగ్ క్లబ్ విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది.

హోరాహోరీగా ఫైనల్ పోరు

ఆదివారం ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌లో శ్రీధర్ స్పోర్టింగ్ క్లబ్, ఈస్ట్ కోస్ట్ రైల్వే జట్లు తలపడ్డాయి. ఆట ఆరంభం నుంచే ఇరు జట్లు గోల్స్ కోసం తీవ్రంగా శ్రమించాయి. చివరకు శ్రీధర్ స్పోర్టింగ్ క్లబ్ జట్టు 2-1 గోల్స్ తేడాతో ఈస్ట్‌కోస్ట్ రైల్వేపై విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. రన్నరప్‌గా నిలిచిన ఈస్ట్‌కోస్ట్ రైల్వే జట్టు కనబరిచిన పోరాట పటిమను ప్రేక్షకులు, అతిథులు ప్రత్యేకంగా అభినందించారు. టోర్నమెంట్ ముగింపు వేడుకలకు వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్, ఈస్ట్‌కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లలిత్ బోహ్రా ముఖ్య అతిథిగా విచ్చేశారు. విజేతలకు ట్రోఫీలను, పతకాలను అందజేసిన ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంత భారీ స్థాయిలో టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ఈస్ట్‌కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ బృందాన్ని అభినందించారు. స్పోర్ట్స్ ఆఫీసర్ ఎం.హరనాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు మరిన్ని పోటీలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం (ఆపరేషన్స్) కె.రామారావు, స్పోర్ట్స్ ఆఫీసర్ సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ ఎం.హరనాథ్, ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎన్.ఉష, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.పవన్‌కుమార్ పాల్గొన్నారు.

తూనికలు, కొలతలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ: జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం లీగల్ మెట్రాలజీ శాఖ, స్మార్ట్ సిటీ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సౌజన్యంతో లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ దామోదర్‌నాయుడు ఆధ్వర్యంలో ఎంవిపి రైతుబజార్‌లో వినియోగదారులకు తూనికలు, కొలతలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. వినియోగదారులు కొనుగోలు చేసిన వస్తువులను కాటాపై సరిచూసి తూనికలపై వినియోగదారులకు, రైతులకు అవగాహనా కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూనికలు కొలతల అధికారులు లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కాంట్రోలర్ పిడి అప్పలరాజు, కె. రాజేష్ పాల్గొన్నారు. అప్పలరాజు మాట్లాడుతూ వినియోగదారుడు వస్తువు కొనేముందు ఆ వస్తువు మీద నిర్ణీతమైన పరిమాణం ఉందా లేదా దానిమీద కంపెనీ తయారు చేసే ముద్ర ఉందా లేదా ఆ వస్తువుకు సంబంధించిన అన్ని వివరాలు ఉన్నాయా లేదా చెక్ చేసుకుని కొనాలన్నారు. వినియోగదారుల సంఘాల సమైక్య సంయుక్త కార్యదర్శి స్మార్ట్ సిటీ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ వ్యవస్థాపక కార్యదర్శి పేర్ల భాస్కరరావు, ఎస్టేట్ అధికారి వరహాలు, సహాయకుడు కనకరాజు పాల్గొన్నారు.

సిఎంఆర్ షాపింగ్ మాల్‌లో హోంనీడ్స్

హోం నీడ్స్ విభాగం ప్రారంభంలో ఎమ్మెల్యేలు, మావూరి

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: నగరంలోని జడ్జి కోర్టు ఎదురుగా ఉన్న సిఎంఆర్ షాపింగ్‌మాల్‌లో కాస్మోటిక్స్, ఫుట్‌వేర్, హోంనీడ్స్ విభాగాలతో సంపూర్ణ షాపింగ్ మాల్‌ను ఆదివారం సంస్థ యాజమాన్యం ప్రారంభించింది. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, పి.గణబాబు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులు మాల్ విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోనే సిఎంఆర్ తలమానికంగా నిలిచిందని కొనియాడారు. నాణ్యమైన వస్త్రాల్ని సరసమైన ధరలకే అందించడం సిఎంఆర్ ప్రత్యేకత అన్నారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న వ్యక్తి మావూరి వెంకటరమణ అని కొనియాడారు. సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థలను ఆదరిస్తున్న ఖాతాదారులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అతిథులకు శాలువాలు కప్పి జ్ఞాపికలందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి కంకటాల మల్లిక్, మాడా, సిఎంఆర్ సిబ్బంది పాల్గొన్నారు. జబర్దస్త్ టీం ఆర్టిస్టులు భాస్కర్, నరేష్, వినోద్ సందడి చేశారు. ఖాతాదారుల వద్దకు వెళ్లి ముచ్చటించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్: దక్షిణం నియోజకవర్గం 33వ వార్డు సాయిబాబావీధిలో విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ 33వ వార్డులో విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆయన అమ్మగారి పేరుతో పలుసేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టిడిపి విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, వార్డు క్లస్టర్ ఇన్చార్జ్ తిరుమలదేవి తదితరులు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ నర్సరావుపేట అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.P 56/2023

Between:

గొర్రె కళ్యాణ్ ...పిటిషనరు

వర్సెస్

వేముల రమేష్ వగైరాలు ...రెస్పాండెంట్లు

To,

R6: Yendeti Pavan Kumar, S/o. Not Known, Lakshmipuram, Simhachalam Road, Visakhapatnam, Cell No.9989481147, Visakhapatnam JCJC

పై నెంబరు పిటిషనులో పిటిషనరు పిటిషను దాఖలు చేయగా 6వ రెస్పాండెంటుకి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను గ్రామంలోనే వుండి తీసుకొనని కారణంగా మీకు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసు నిమిత్తం ది.30-12-2025వ తేదీకి వాయిదా వేసినారు. గాన ఆరోజున మీరు ఉదయం 10-30 ని॥లకు పై కోరు వారి ఎదుట స్వయంగా కాని, అడ్వకేట్ గారి ద్వారా కాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షముందు తీర్మానించబడును.

వాయిదా:30-12-2025

పి.హరనాథబాబు,
బి.సలీం, అడ్వకేట్స్,
అరండల్‌పేట, నరసరావుపేట.

బహిరంగ నోటీసు

మహారాజశ్రీ పార్వతీపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

ఇ.పి.13/2022 ఇన్ ఓ.యస్.45/2010

తెంటు అప్పలనారాయణ (కాలం చేసినారు) ....డిక్రీ హోల్డర్

మరియు

దొగ్గ సింహాచలం వగైరాలు ....జె.డి.ఆర్.లు

1) దొగ్గ సింహాచలం, తండ్రి సోమినాయుడు, వయస్సు 56 సం॥లు, డోరు నెం.20-116-2, కనకమహాలక్ష్మి నిలయం, చెంగలరాయుడు పేట, విశాఖపట్నం. (కాలం చేసినారు)

2) దొగ్గ పార్వతి, భర్త సింహాచలం, వయస్సు 54 సం॥లు, డోరు నెం.20-116-2, కనకమహాలక్ష్మి నిలయం, చెంగలరాయుడు పేట, విశాఖపట్నం.

....2వ జె.డి.ఆర్

3) దొగ్గ సత్యనారాయణ, తండ్రి లేటు సింహాచలం, వయసు 42 సం॥లు, ప్లాటు నెం.జి.ఫ్.-4, విజయప్రశాంతి పారడైజ్, FCI కాలనీ, పి.మ్.పాలెం, విశాఖపట్నం.

4) దొగ్గ గణేష్, తండ్రి లేటు సింహాచలం, వయసు 42 సం॥లు, ప్లాటు నెం.జి.ఫ్.-4, విజయప్రశాంతి పారడైజ్, FCI కాలనీ, పి.మ్.పాలెం, విశాఖపట్నం.

5) దొగ్గ భవాని, తండ్రి లేటు సింహాచలం, వయసు 46 సం॥లు, ప్లాటు నెం.జి.ఫ్.-4, విజయప్రశాంతి పారడైజ్, FCI కాలనీ, పి.మ్.పాలెం, విశాఖపట్నం.

6) దొగ్గ నాగమణి, తండ్రి లేటు సింహాచలం, వయసు 44 సంవత్సరాలు, ప్లాటు నెం.జి.ఫ్.-4, విజయప్రశాంతి పారడైజ్, FCI కాలనీ, పి.మ్.పాలెం, విశాఖపట్నం.

.....1వ జె.డి.ఆర్ వారసులు

పై నెంబరు అమలులో డిక్రీ హోల్డర్ అయిన తెంటు అప్పలనారాయణ అను వగైరా వారు పై నెంబరు అమలును మహారాజశ్రీ పార్వతీపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో మీ పైన ఓ.యస్. నెం.45/2010 దావాలో డిక్రీ కాబడిన ప్రకారము సదరు పైకము రూ.5,16,242/-లను అమలు షెడ్యూల్ లో చూపిన ఆస్తిని జప్తు చేసి వేలం ద్వారా రాబట్టుకొనే నిమిత్తం పై నెంబరు అమలును దాఖలు చేసిన దరిమిలా 1వ జెడిఆర్ కాలం చేసినందున 3 నుండి 6 రేస్పాండెంట్లు ఆయన వారసులు అయినందున పై అమలులో మిమ్ములను చేర్చుచున్నారు గాను పిటీషను వేసినందున అందున కోర్టు వారి ఉత్తర్వులు మేర మీకు నోటీసు జారీ చేసి యున్నందున ఈ బహిరంగ నోటీసు ద్వారా సదరు అమలు **09.01.2026** నాటికి వాయిదా అయి ఉన్నది. కావున పైన పేర్కొన్న అమలులో మీ ప్రాతమూలక స్టేట్మెంట్ వగైరాలు ఉన్న యెడల వాటితో సహా పై వాయిదా తేదిన, సదరు కోర్టులో వ్యక్తిగతముగా గాని లేదా తమ న్యాయవాది ద్వారా గాని హాజరై తమ వాదన మరియు లిఖితములను దాఖలు జేయవలసినదిగా మహారాజశ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. పై చెప్పబడిన తేదిన హాజరు కాకుండా తప్పిపోయే యెడల మీ పరోక్షమందు పై వ్యాజ్యమును విరమ్య చేసి మహారాజశ్రీ కోర్టువారు తీర్మానించడమగునని కోర్టువారి ఉత్తర్వులు అనుసరించి ఈ ప్రకటన ద్వారా తెలియజేడమైనది.

ఎమ్.బెనర్జీ
ఏడ్వొకేట్, బొబ్బిలి,
విజయనగరం జిల్లా,
సెల్ నెం.9440592366.

ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

అంధ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఏడు కొండలరావు

ప్రజాశక్తి- యంత్రాంగం

వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు పలుచోట్ల ఆదివారం వైసిపి నాయకులు ఘనంగా జరిపారు. కేక్‌లు కట్ చేశారు. ఆసుపత్రులు, వృద్ధాశ్రమాల్లో పండ్లు, రొట్టెలు పంపిణీచేశారు. అనాథలకు అన్నదానాలు చేశారు.

లీగల్ : వైసిపి లీగల్ సెల్ అధ్యక్షులు బాజీ నాయుడు ఆధ్వర్యంలో అక్కయ్యపాలెంలోని ప్రియదర్శిని ఓల్డ్ ఏజ్ హోమ్‌లో వృద్ధులు, వికలాంగుల మధ్య కేక కట్ చేశారు. వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాకా సత్యనారాయణ, కరణం కృష్ణ, కాండ్రేగుల జగదీష్ పాల్గొన్నారు

భీమునిపట్నం : జివిఎంసి 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలరావు ఆధ్వర్యంలో మంగమారిపేట, బీచ్ రోడ్డులోని వారిజ ఆశ్రమం, నేత్ర విద్యాలయం (అంధుల పాఠశాల)లో కేక్ కట్ చేశారు. విద్యార్థులకు దుప్పట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేరుగు చిన్నారావు, తొత్తడి అప్పన్న, ఎరుసు అప్పలకొండ పాల్గొన్నారు. జివిఎంసి 3వ వార్డు పరిధిలో వైసిపి వార్డు అధ్యక్షులు అలిపిల్లి నరసింగరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి.కొండబాబు, పి.ఎర్రయ్యరెడ్డి, కె.రామసూరప్పడు పాల్గొన్నారు

మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధి స్వతంత్రనగర్ మార్కెట్ రోడ్డులో వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పేదలకు పండ్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. 6వ వార్డు పరిధి బక్కన్నపాలెంలో వార్డు అధ్యక్షుడు పోతిన ప్రసాద్ ఆధ్వర్యంలో 350 మంది మహిళలకు చీరలు, బెడ్ షీట్లను పంపిణీ చేశారు.

సీతమ్మధార : జివిఎంసి 14వ వార్డు పరిధి పాపహోంలో పిల్లలకు వార్డు కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. ముందుగా వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కెకె.రాజు కేక్ కట్ చేశారు. బళ్ల శ్రీను, అంబటి శైలేష్, ఎం.సునీల్ పాల్గొన్నారు. 53వ వార్డు కార్పొరేటర్ భర్కత్ అలీ ఆధ్వర్యంలో జరిపిన వేడుకల్లో కెకె.రాజు, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ముస్లిం మదర్సాలో సుమారు 600 మంది పిల్లలకు దుస్తులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జు వెంకటరెడ్డి, ఉరుకుటి చందు, ఇమ్రాన్ పాల్గొన్నారు. 42వ వార్డు పరిధి ప్రియదర్శిని ఓల్డ్ ఏజ్ హోమ్‌లో 55వ వార్డు కార్పొరేటర్ శశికళ, యర్రంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కెకె.రాజు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అంబటి శైలేష్, ఎం.సునీల్, నీలి రవి, పాల్గొన్నారు. 26వ వార్డులో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కెకె.రాజు కేక్ కట్ చేశారు. వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్రి రామారెడ్డి, భోగవిల్లి గోవింద్, విజయ్ పాల్ పాల్గొన్నారు.

తగరపువలస : భీమిలి నియోజకవర్గం మహిళా అద్యక్షులు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ఆధ్వర్యంలో కొమ్మాదిలోని విశాఖ ఓల్డేజ్ హామ్‌లో కేకు కట్ చేశారు. వృద్ధులకు చీరలు, టీ షర్టులను పంపిణీచేశారు. కార్యక్రమంలో చిల్ల భాస్కర్‌రెడ్డి, బింగి హరికిరణ్‌రెడ్డి, మంగరాజు పాల్గొన్నారు. జివిఎంసి 2వ వార్డు పరిధిలో తగరపువలస బైపాస్ రోడ్డులో వైఎస్ఆర్ విగ్రహం వద్ద శిల్లా కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పేద వృద్ధ మహిళలకు చీరలు, పురుషులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిల్ల వంశీరెడ్డి, చిల్ల బాబాయ్‌రెడ్డి, గోపి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆనందపురం: ఆనందపురంలోని వైసిపి కార్యాలయంలో భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, అతని కుమార్తె సిరిసహస్రతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బంక సత్యం, మజ్జి వెంకట్రావు, శనగం దామోదర్ పాల్గొన్నారు.

ములగాడ : జివిఎంసి 60వ వార్డు పరిధి వుడా కాలనీ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ పివి.సురేష్ సమక్షంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వార్డులోని హనుమాన్ సంజీవ్ కాలనీలో ఉద్దా భాస్కర్, ధర్మాల చిన్నారెడ్డి, సూర్యారావు ఆధ్వర్యంలో కార్పొరేటర్ పివి.సురేష్ కేక్ కటింగ్ చేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో రాయపురెడ్డి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పివి.సురేష్ కేక్ కట్ చేశారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హనుమంతరావు, యోగి, జికె.రెడ్డి పాల్గొన్నారు.

వేపగుంట : జివిఎంసి 94వ వార్డు పరిధి న్యూ కంప్రెన్ ఫర్ ఇండియా అనాథాశ్రమంలో పిల్లలకు పొంతపల్లి కాంతమ్మ భోజనం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు మూర్తి, వైసిపి నాయకులు తామల్ల నర్సింగరావు, యతి రాజుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డు పరిధి గణపతినగర్‌లో వైసిపి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్, వార్డు అధ్యక్షులు దొడ్డి లక్ష్మి ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మళ్లా విజయ్ ప్రసాద్ కేక్ కట్‌చేశారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆల్ఫాకృష్ణ, కె.మురళి, కె.త్రినాథ్ పాల్గొన్నారు.

అనకాపల్లి : తుమ్మపాలలో సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పార్టీ గౌరవ అధ్యక్షులు ఎరుబండి సత్యనారాయణ, పెనగటి అనిల్, గొంతిని శ్రీను ఆధ్వర్యంలో పిహెచ్‌సిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వైస్ ఎంపిపి విల్లూరి సూర్య కుమారి చంద్రశేఖర్, పిడి గాంధీ పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పివి.సురేష్

బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేటలో జగన్ జన్మదినోత్సవ కేకు కట్ చేశారు. జెడ్‌పిటిసి దొండ రాంబాబు, జోగా కొండబాబు, కొల్లిమల్ల అచ్చం నాయుడు, సుంకర శ్రీనివాసర్రావు, కోవెల ఈశ్వరరావు, పెడిరెడ్ల మాణిక్యం పాల్గొన్నారు.

కశింకోట: బయ్యవరంలో వైఎస్సార్ యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. గొల్లవిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గొల్లవి నానాజీ, గొల్లవిల్లి వెంకటేశ్వర బరుకు హరీష్ పాల్గొన్నారు

చోడవరం: మాజీ మంత్రి అమర్ కార్యాలయంతోపాటు పలుచోట్ల కేక్ కట్ చేశారు. ప్రేమ సమాజం అనాధలు,, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఎంపిపి గాడి కాసు వైకాపా పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, ఏడువాక సత్యారావు, పాల్గొన్నారు

కె.కోటపాడు : మండలంలోని అనంతపురం గ్రామంలో జగన్ జన్మదిన వేడుకల్లో ఎంపిపీ రెడ్డి జగన్మోహన్,జెడ్‌పిటిసి ఈర్లే అనురాధ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. వైస్ ఎంపిపి రొంగలి సూర్యనారాయణ. ఎంపిటిసి ఏటుకూరి రాజేష్. సర్పంచి వేచలపు దొరబాబు. పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని మొగలిపురం గ్రామంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్ స్వగ్రామంలో జగన్ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేశారు మిఠాయిలు పంచిపెట్టారు. గ్రామ సేవకులు పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. మల్లునాయుడు చెరువు గట్టుపై మొక్కలను నాటారు. ఉప సర్పంచ్ సిరపరపు వాసు, యడ్ల నాయుడు, ఐడి. బాబ్లు, గోతిరెడ్డి వెంకటలక్ష్మీ, గురి నాగమణి పాల్గొన్నారు. సబ్బవరం మూడు రోడ్లు కూడలిలో పారీట మండల అధ్యక్షుడు కర్రి బాబు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ పాల్గొని కేకు కట్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్,కోటాన రాము, బోకం రామనాయుడు, వనం అచ్చంనాయుడు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో వైసిపి మండల అధ్యక్షుడు బూరె బాబురావు ఆధ్వర్యంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కేక్ కట్ చేసి జగన్‌కుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంచారు. పేదలకు వస్త్ర దానం చేశారు. జెడ్‌పిటిసి కర్రి సత్యం, ఎంపిపి చింతల బుల్లి లక్ష్మి, పాల్గొన్నారు

పాయకరావుపేట: జగన్ పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్, అంబేద్కర్ విగ్రహాలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంబాల జోగులు నివాళులర్పించారు. కేకు కట్ చేశారుపార్టీరాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు.జెడ్‌పిటిసి లంక సూర్య నారాయణ, మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు . ధనిశెట్టి బాబురావు కె సుందర లత, రాష్ట్ర ధనిశెట్టి మహేష్ పాలొగన్నారు.

వడ్డాది : మండలంలోని వడ్డాది, బంగారమెట్ట,ఎల్‌బిపి అగ్రహారం గ్రామాల్లో జగన్ జన్మదినం సందర్భంగా ఆలయాల్లో పూజలు చేశారు. రోగులకు పండ్లు పంచారు. జెడ్‌పిటిసి దొండ రాంబాబు దొండ నారాయణమూర్తి కోవెల జనార్ధనరావు పాల్గొన్నారు

యలమంచిలి టౌన్: పట్టణంలోని గురవప్ప కల్యాణమండపంలో వైసిపి నియోజకవర్గ ఇంచార్జి ధర్మశ్రీ ఆధ్వర్యంలో జగన జన్మదిన వేడుకలు జరిగాయి. మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు పాల్గొనానరు.ఈసందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్టు పంపిణీ చేశారు. ఎస్ఇసి సభ్యులు బోదేపు గోవిందరావు, ఎర్రయ్య దొర, బెజవాడ నాగేశ్వరావు పాల్గొన్నారు.

నక్కపల్లి:నక్కపల్లిలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాయకరావుపేట నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు హాజరయ్యారు.వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహామూర్తి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

రావికమతం:మండలంలోని గ్రామ పంచాయతీలలోనూ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు కంచిపాటి జగన్నాథరావు మాట్లాడుతూ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటి ఇంటికి, గడపగడపకు, అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ముక్కా మహాలక్ష్మి నాయుడు, డిసిఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ, మూర్తి, పలువురు పాల్గొన్నారు.

గొలుగొండ:మండలంలోని ఏఎల్.పురం మేజర్ పంచాయతీలో గ్రామ వైసీపీ అధ్యక్షులు చిటికెల వివేకానందనాయుడు ఆధ్వర్యంలో వృద్ధులకు సర్పంచ్, వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామ రైతు విభాగ కార్యదర్శి కన్నూరు రాజబాబు, బిసి విభాగ ప్రధాన కార్యదర్శి గొంప చినబాబు(జగన్), గ్రామ వైసీపీ కమిటీ కార్యదర్శులు సింగిడి రామారావు, కొరుప్రోలు రమణ పాల్గొన్నారు.

చీడికాడ:మండల కేంద్రంలో మండల, గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో వృద్ధులకు పిల్లలకు పండ్లు రొట్టెల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధ్యక్షులు జయమ్మ నారాయణ మూర్తి, రాజబాబు, మహేష్, వైస్ ఎంపీపీ స్వాతి కొండబాబు, రామారావు పాల్గొన్నారు.

మాడుగుల:ప్రతి పేదవాడి హృదయాల్లో నిచిన నేత జగన్మోహన్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు అన్నారు. మాడగుల బస్టాండ్ ఆవరణంలో ఉన్న వైఎస్సార్ విగ్రహం కు పూలమాలలు వేసి నివాళలర్పించారు. సెయింటన్స్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేశారు. వృద్ధులకు పాలు, రొట్టెలు అందించారు.ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి రాజారామ్, గ్రామ సర్పంచి కళావతి, జడ్పీటీసీ కిముడు రమణమ్మ పాల్గొన్నారు.

సబ్బవరంలో మిఠాయిలు తినిపిస్తున్న వైసిపి నేతలు

నేరాలు ఘోరాలు

ఆర్‌టిసి బస్ నుంచి జారిపడి టీచర్ మృతి

ప్రజాశక్తి -పాయకరావుపేట : ఆర్‌టిసి బస్సు నుంచి జారిపడి పాయకరావుపేట మండలం, ఎస్ నరసాపురం జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఎం.ఝాన్సీ ఆదివారం మృతి చెందారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాయకరావుపేట మండలం, ఎస్.నరసాపురం గ్రామంలో జడ్పీ హైస్కూల్ లో 2022 నుంచి హెచ్‌ఎంగా అనకాపల్లి నివాసి ఎం.ఝాన్సీ విధులు నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం ముగించుకుని, పాయకరావుపేట ఆర్‌టిసి బస్టాండ్‌లో మిగతా ప్రయాణికులు పాటు అనకాపల్లి బస్ ఎక్కుతుండగా బస్సును ముందుకు తీసుకెళ్లడంతో ఫుటపాత్‌పై కాలు ఇరుక్కుపోయి కింద పడిపోయారు. వెంటనే మిగతా టీచర్లు అందరూ ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నంలోని క్యూ1 ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఝాన్సీ మృతి చెందారు. ఉపాధ్యాయురాలు ఝాన్సీ మృతిపై ఎంఇఒలు కె.ఎన్.గాంధీ, జి.రమేష్‌బాబు పలువురు ఉపాధ్యాయులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు

ఎం.ఝాన్సీ (ఫైల్)

అరెస్టయిన జూదరులతో పోలీసులు

ఐదుగురు జూదరులపై కేసు

ప్రజాశక్తి - పాయకరావుపేట : మండలంలోని పెదరామభద్రపురం గ్రామంలో పొలాల్లో బహిరంగంగా పేకాట ఆడుతున్నట్టు పోలీసులకు సమాచారం అందడంతో శనివారం రాత్రి పదిన్నర ప్రాంతంలో సిఐ అప్పన్న ఆదేశాల మేరకు ఎఎస్ఐ గోవిందు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేసి పేకాటాడుతున్న ఐదుగురిని పట్టుకున్నారు. పేక ముక్కలతోపాటు రూ.4,600నగదు స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నీటి మోటారు చోరీ

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్, : యలమంచిలి మున్సిపాలిటీ యర్రవరం వద్దా సిద్ధి వినాయక డిఎన్ఆర్ ఫ్లైయాష్ బ్రిక్స్ సంస్థ వద్ద శనివారం రాత్రి బోరు పాయింట్ వద్ద నీటిమోటారు చోరీకి గురైంది.సంస్థ యజమాని దేవరపు ప్రసాద్ ఆదివారం మధ్యాహ్నం 3.30 సమయంలో అక్కడకు వెళ్లి చూడగా, మోటారు చోరీకి గురైనట్లు గుర్తించారు. దీనిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. స్థానిక ఎఎస్ఐ చెల్లారావు కేసు నమోదు చేసి దర్తాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉత్సాహంగా మియావాకి స్టోరీ టైమ్

ప్రజాశక్తి-సీతమ్మధార : పబ్లిక్ లైబ్రరీ, భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూల్ సహకారంతో మియావాకి స్టోరీ టైమ్‌ను ఉత్సాహభరితంగా నిర్వహించారు. విశాఖపట్నంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 75 మంది పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రత్యేక సెషన్లో క్రిస్మస్ ఆత్మను ప్రతిబింబించే కథనాలను మేళవించి, పిల్లలకు కథలు, సంగీతం, కదలికలు, పదసంపద అభివృద్ధి, కళలు సృజనాత్మక ఆటల ద్వారా ఆసక్తికరమైన వారాంతపు అనుభవాన్ని అందించారు. సర్టిఫైడ్ స్టోరీ టెల్లర్ ఆర్.వరలక్ష్మి, సంప్రదాయ జపనీస్ చెక్క థియేటర్ విధానమైన కమిషిబాయి ద్వారా క్రిస్మస్ కథను ప్రదర్శించారు. కథనాన్ని దృశ్యపరంగా అందంగా, ఆకర్షణీయంగా మార్చారు. పిల్లలకు ఎంతో ప్రీతిపాత్రమైన కథకురాలు ఎం.సీతాశ్రీనివాస్ యేసు జీవితం క్రిస్మస్ సంప్రదాయాలపై ఆధారపడిన సంగీతాత్మక కథనాన్ని అందించారు.

రోగులకు మందులు అందజేస్తున్న కాకి గంగరాజు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 11వ వార్డు టిడిపి నాయకులు, వి.జ్యూయలరీ మార్ట్ పార్టనర్ కాకి గంగరాజు ఆధ్వర్యంలో బాలాజీనగర్, అన్నానగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వార్డు పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 263 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమల బోర్డు డైరెక్టర్, వార్డు టిడిపి అధ్యక్షులు ముగడ రాజారావు, వార్డు టిడిపి ఇన్‌ఛార్జి రాగతి అచ్యుతరావు, 12వ వార్డు అధ్యక్షులు ఒమ్మి పోలారావు, గాడి సత్యం తదితరులు పాల్గొన్నారు.

బింగో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మేయర్ శ్రీనివాసరావు

కళాకారులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-వేపగుంట : కళాకారులను ఆదుకోవాలని మేయర్ పీలా శ్రీనివాసరావు కోరారు. జివిఎంసి 94వ వార్డు పరిధి వేపగుంటలో బింగో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజలు టివిలకు, సినిమాలకు పరిమితం కాకుండా ఇటువంటి కళాకారులను ప్రోత్సహించడం మంచిదన్నారు. డూపు లేకుండా లైవ్‌లో వారు చేస్తున్న ప్రదర్శన చాలా చక్కగా ఉందన్నారు. కార్యక్రమంలో 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సహాయకురాలు మృతి

ప్రజాశక్తి-కొమ్మాది: సాయిరాం కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సహాయకురాలిగా పనిచేస్తున్న యజ్ఞ స్వర్ణలత (28) ఆదివారం ఉదయం హఠాన్మరణం చెందారు. వివేకానంద నగర్‌లో నివసించే ఆమె, కిరాణా సామాగ్రి కొనేందుకు బయటకు వెళ్లిన సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వైద్య సిబ్బంది వచ్చి అప్పటికే ఆమె మృతి చెందినట్లు ధ్రువీకరించారు. స్వర్ణలతకు భర్త రాజు, కుమారుడు భానుతేజ ఉన్నారు. స్వర్ణలత భౌతికకాయాన్ని సిఐటియు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. పేద కుటుంబానికి చెందిన ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని నాయకులు కోరారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు జోన్ అధ్యక్షులు డి.అప్పలరాజు, నాయకులు జి.కిరణ్, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్ట్ ప్రతినిధులు ఎస్‌వి.శ్రీదేవి, ఆర్.దేవి, ఎన్.వరహాలమ్మ, సూపర్‌వైజర్ లక్ష్మి, ఆశా యూనియన్ నాయకులు ధనలక్ష్మి ఉన్నారు.

నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

కార్మికోద్యమ ఫొటో ఎగ్జిబిషన్

ప్రజాశక్తి- మాధవధార : సిఐటియు 18వ అఖిల భారత మహాసభ విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో సిఐటియు కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఊర్వశి జంక్షన్, తాటిచెట్లపాలెం మార్కెట్ ప్రాంతాల్లో కార్మిక ఉద్యమ పోరాట చరిత్ర, భవిష్యత్ కార్మికుల లక్ష్యాలకు సంబంధించి ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా సిఐటియు జోన్ జనరల్ సెక్రటరీ ఒ.అప్పారావు మాట్లాడుతూ, మోడీ, రాష్ట్రంలోని కూటమి

శివనగర్‌లో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాగేశ్వరరావు

ఫొటో ఎగ్జిబిషన్ వద్ద నాయకులు, కార్మికులు

ప్రభుత్వాలు ప్రజలకు మాయమాటలు చెబుతూ, వేలకోట్ల ప్రజా ఆస్తులను లూటీ చేస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఎర్రజెండాని బలోపేతం చేయడం ద్వారా ఈ ప్రభుత్వాలకు, కార్పొరేట్లకు గట్టి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు యుఎస్ఎన్.రాజు, ఎమ్.ఈశ్వరరావు, బి.సింహాచలం, ఎన్.ప్రకాష్, సిపిఎం జోన్ సెక్రెటరీ బొట్టా ఈశ్వరమ్మ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పద్మ, సిఐటియు నాయకులు ఎస్.సోమేశ్వరరావు, బి.గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ కంచరపాలెం జోన్ పరిధి 52వ వార్డు శివనగర్ కుట్టు సెంటర్ వద్ద సిఐటియు పతాకాన్ని సీనియర్ నాయకులు ఎం.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా జోన్ అధ్యక్షులు కె.అనురాధ, సహాయ కార్యదర్శి ఎం.జయలక్ష్మి మాట్లాడుతూ, దేశంలో కార్మిక వర్గంపై నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేస్తూ ఐక్య పోరాటాలకు సిఐటియు పిలుపునిస్తుందన్నారు.

భీమిలి ఎస్ఐలుగా సురేష్, లలిత్ ఆదిత్య

ప్రజాశక్తి -యంత్రాంగం

భీమునిపట్నం : స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐలుగా జె సురేష్, సిహెచ్ లలిత్ ఆదిత్య బాధ్యతలు స్వీకరించారు. పద్మనాభం ఎస్ఐగా పనిచేసిన సురేష్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఎంవిపి ట్రైనీ ఎస్ఐగా పనిచేసిన లలిత్ ఆదిత్య తొలి పోస్టింగ్‌తో భీమిలి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐలు రాధాకృష్ణ, హరీష్ గాజువాక ట్రాఫిక్, సిటీ టాస్క్ ఫోర్స్ స్టేషన్లకు బదిలీపై వెళ్లారు. భీమిలి ట్రైనీ ఉమెన్ ఎస్ఐలుగా పనిచేసిన భవ్య, శకుంతలకు ఎంవిపి, త్రీటౌన్ శాంతి భద్రతల ఎస్ఐలుగా తొలి పోస్టింగ్ ఇచ్చారు.

ఆనందపురం క్రైమ్ ఎస్ఐగా షేక్ షరీఫ్

ఆనందపురం: ఆనందపురం పోలీస్‌స్టేషన్ క్రైమ్ ఎస్ఐగా షేక్ షరీఫ్ బాధ్యతలు స్వీకరించారు. విశాఖ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై ఆయన ఆనందపురానికి వచ్చారు. ఇక్కడ క్రైమ్ ఎస్ఐగా పనిచేసిన సత్యారావు విశాఖ సిసిఎస్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా షేక్ షరీఫ్ మాట్లాడుతూ, స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతానని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో నిఘా పెంచి, ప్రజలకు భద్రత కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఆనందపురం క్రైమ్ ఎస్ఐ షరీఫ్

కణమాంలో క్రిస్మస్ సంబరాలు

క్రిస్మస్ సంబరాల్లో బైబిల్ నాటికలను ప్రదర్శిస్తున్న కళాకారులు

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం మండలం కణమాం గ్రామంలోని షాలోమ్ చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ జిఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మ మానవాళికి శాంతి, సమాధానం, ప్రేమ, క్షమాభావాన్ని ప్రసాదించిందని తెలిపారు. ముఖ్య వక్తగా హాజరైన బ్రదర్ ఎల్విన్ బర్నబాస్ క్రీస్తు జన్మ ఉద్దేశ్యాన్ని వివరించడంతో పాటు, తన జీవితంలో దేవుడు చేసిన మేళ్లను సాక్ష్యంగా పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గెయిల్ ఇండియా జనరల్ మేనేజర్ ఎల్ఎస్.రావు చర్చి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆనందపురం సిఐ వాసునాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు. చిన్నారులు ప్రదర్శించిన బైబిల్ నాటికలు, నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యుత్ దీపాల అలంకరణ, క్రిస్మస్ ట్రీ, క్రిస్మస్ తాత సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకల్లో వేములవలస మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.నాగరాజు, భీమిలి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర రాము, శొంఠ్యాం లెంక రాంబాబు, కణమాం ఎంపిటిసి సభ్యులు గొలగాని కృష్ణ, సర్పంచ్ ఆబోతు అప్పలరాము, పల్లా రమణ, పినిశెట్టి సింహాచలం నాయుడు, ఎర్ర అప్పలనాయుడు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనంపై ఇద్దరూ హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి- వేపగుంట : ద్విచక్రవాహనంపై ప్రయాణించే ఇద్దరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ సిఐ కె.సురేష్ కోరారు. ఈ మేరకు సుజాత నగర్, ప్రహ్లాదపురంలో సిఐ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సలందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల వేపగుంట నుండి ఓల్డ్ గోశాల రోడ్డులో ద్విచక్రవాహన ప్రమాదం జరిగి ముగ్గురు చనిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. హెల్మెట్ లేని కారణంగానే వారు మృతిచెందారని తెలిపారు. గోపాలపట్నం, పెందుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలోని బిఆర్‌టిఎస్ మధ్య రోడ్డులో ద్విచక్ర, ఆటోలు, పెద్ద వాహనాలకు అనుమతి లేదని పేర్కొన్నారు. ద్విచక్రవాహనంపై ముగ్గురు ప్రయాణించరాదని పేర్కొన్నారు. పెట్రోల్ బంక్‌లో ఉదయం 10 నుండి రాత్రి 8 గంటలవరకు హెల్మెట్ లేని వాహనదారులకు పెట్రోల్ ఇవ్వరని తెలిపారు. అందరూ సహకరించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు.

రోడ్డుపై వాహనాల పార్కింగ్‌తో ఇబ్బందులు

ప్రజాశక్తి-సీతమ్మధార : రోడ్డుకిరువైపులా కార్లు ఆటోలు నిలిపివేయడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జివిఎంసి 25వ వార్డు పరిధి కనకమ్మ వారి వీధిలో పలువురు రోడ్డుపైనే ఇరువైపులా కార్లు, ఆటోలను నిలిపేస్తున్నారు. ఈ రోడ్డు మార్గం పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, గుడికి వెళ్లే భక్తులతో రద్దీగా ఉంటుంది. రోడ్డుకిరువైపులా వాహనాలను నిలిపేయడంతో వారంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జివిఎంసి, ట్రాఫిక్ పోలీసులు స్పందించి రోడ్డుకిరువైపులా వాహనాలను నిలపకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

గోవాడ సుగర్స్‌ను ముంచేశారు

- మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- కింతాడ కాటా వద్ద చెరుకు రైతుల మహాధర్నా

ప్రజాశక్తి- దేవరాపల్లి : గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతుల బకాయిల వ్యవహారం ఇప్పుడు రాజకీయ సెగలు రేపుతోంది. గత ప్రభుత్వంలో కళకళలాడిన ఫ్యాక్టరీ, నేడు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మూతపడే స్థితికి చేరిందంటూ మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు మండిపడ్డారు ఆదివారం బోయల కింతాడ గ్రామంలో రైతులతో ర్యాలీ నిర్వహించి చెరుకు కాటా వద్ద మహాధర్నా, ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతుగా నిలిచి, కూటమి ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ..చెరుకు బండ్లతో కళకళలాడాల్సిన కాటా వద్ద, నేడు దుస్థితికి చేరడానికి కూటమి ప్రభుత్వ చర్యలే కారణమన్నారు. వైసిపి పాలనలో సిఎంగా జగన్ రూ. 90 కోట్ల గ్రాంట్ ఇచ్చి ఫ్యాక్టరీని కాపాడారని, . సంక్రాంతి వచ్చేసరికి రైతుల చేతిలో డబ్బులు ఉండేవన్నారు. కానీ గత రెండు సీజన్లుల్లో ఈ పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలహామీలను గాలికొదిలేసిందని ముత్యాల నాయుడు మండిపడ్డారు. కేవలం ఓట్ల కోసమే రైతులకు అబద్ధపు హామీలు ఇచ్చిన కూటమి నేతలు, ఏరు దాటాక తెప్ప తగలేసే చందంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. చట్టపరంగా అక్టోబర్ నెలలోనే నిర్వహించాల్సిన సుగర్ ఫ్యాక్టరీ మహా జనసభ ను ఇప్పటికీ నిర్వహించకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ కానీ, ఛైర్మన్ హోదా జిల్లా కలెక్టర్ కానీ దీనిపై చొరవ చూపకపోవడం శోచనీయమన్నారు. స్థానిక ఎంపీ, మాడుగుల, చోడవరం ఎమ్మెల్యేల ఫ్యాక్టరీ సమస్యపై కనీసం దృష్టి సారించకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, పెండింగ్‌లో ఉన్న చెరకు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేదంటే రైతుల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని ముత్యాల నాయుడు హెచ్చరించారు. కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌అనురాధ, ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, పార్టీ అధ్యక్షులు బురే బాబురావు, మండల స్థాయి నాయకులు రైతులు పాల్గొన్నారు

చెరుకు రైతుల ఆందోళనలో పాల్గొన్న ముత్యాలనాయుడు

ధ్యానంతో సానుకూల దృక్పథం

డిఇఒ వినోద్ బాబును సత్కరిస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి -అనకాపల్లి : ధ్యానంతోనే సానుకూల దృక్పథం సాధ్యపడుతుందనిఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వినోద్‌బాబు అన్నారు. ఆదివారం స్థానిక న్యూ కాలనీ రోటరీ క్లబ్‌లో రోటరీ క్లబ్, చంద్రశేఖర్ మహాస్వామి పిరమిడ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల మానసిక స్థితిని మెరుగుపరుచుకోవడం, సమస్యను ఎదుర్కోవడం, మనోధైర్యానికి, కెరీర్ మెరుగుదలకు ధ్యాన పద్ధతులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పిఎస్ ఎస్ఎం గ్లోబల్ డైరెక్టర్ ఎం శ్రీనివాస్, డాక్టర్ విష్ణుమూర్తి, మాట్లాడుతూ మానసిక ఆరోగ్యంగా ఉన్నప్పుడే శారీరక ఆరోగ్యం సాధ్యమని, . రోజు కనీసం అర్ధగంట ధ్యానం చేయడం ద్వారా జీవితంలో ఎన్నో సాధించవచ్చున్నారు. అనంతరం డిఇఒవినోద్ బాబును సత్కరించారు కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు, చంద్రశేఖర్ పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆర్గనైజర్స్ సుజాత శ్రీరామ్, అనిల్, దివాకర్, అచ్యుత్, శిరీష పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకల పంపిణీ

క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న ధర్మశ్రీ, బాలు

ప్రజాశక్తి- యలమంచిలి టౌన్ : మండలంలోని, పద్మనాభ రాజుపేట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గొన్నాబత్తుల శివ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని దళిత కాలనీలో క్రిస్మస్ కానుకల పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ పాల్గొని, ముందుగా కాలనీలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ ఏటా క్రిస్మస్ కానుకల పేరుతో నిత్యవసర వస్తువులు, చీరలు వితరణ చేయడం అభినందనీయమన్నారు. కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఆపరేషన్ తర్వాత ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కూడా శివ సేవ చేయడం ప్రశంసనీయమని కొనియాడారు. శివ తనయుడు బాలుతో కలిసి ధర్మశ్రీ పలువురుకి క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు బొద్దపు ఎర్రయ్యదొర, కె త్రినాథ్, సర్పంచ్ ఎం సత్యనారాయణ, ఎంపీటీసీ వి రామ్ గణేశ్, మాజీ సర్పంచ్ మొగ్గ గోవిందరావు, వైసిపి నాయకులు జెర్రిపోతుల తిరుపతి బాబు, అడపా అప్పలనాయుడు వై వాసు, వి అనిల్ కుమార్, ఆర్తమూరి విజయ్ కుమార్, నక్కన అయ్యప్పస్వామి, మొగిలి పార్వతి, మొగ్గ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

ప్రజాశక్తి- పాయకరావుపేట: ప్రకాష్ విద్యా సంస్థలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సందర్శించారు. పాఠశాలలో వివిధ విభాగాలను పరిశీలించి డెయిరీ వ్యర్థాల ద్వారా బయో గ్యాస్ ఉత్పత్తి, దానిని వినియోగిస్తున్న తీరును, ఇక్కడ విద్యార్థులచే జరుగుతున్న ప్రకృతి వ్యవసాయం, వ్యర్థాల నుండి సంపదగా ఏవిధంగా మార్చవచ్చునో జరుగుతున్న తీరును ఆసక్తిగా తిలకించి హర్షం వ్యక్తం చేశారు.

పట్టాభిరాంను సత్కరిస్తున్న శ్రీప్రకాష్ విద్యాలయం ప్రతినిధులు

అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సు నుండే సమాజం పట్ల అవగాహన, బాధ్యత కలిగి ఉండాలన్నారు. విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని, మంచి విషయాలు నేర్చుకోవడం ద్వారా చక్కటి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రతీరోజు పత్రికా పఠనం చేయడం వలన ప్రపంచ పరిజ్ఞానం పొందవచ్చునని, దాని ద్వారా భవిష్యత్‌పై ఒక అవగాహన కలుగుతుందని అన్నారు. అనంతరం పట్టాభిని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్‌ప్రకాష్ జ్ఞాపికతో సత్కరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

తెలుకల గాండ్ల సంఘం నూతన కార్యవర్గం

ప్రజాశక్తి -అనకాపల్లి : సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్న అఖిల గాండ్ల తెలుకలు అన్ని రంగాల్లో రాణించాలని సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కల్లేపల్లి కూర్మనాథ్ అన్నారు. ఆదివారం స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాల్లో గండేపల్లి వెంకటరావు అధ్యక్షతన వన సమారాధన నిర్వహించారు. తదుపరి అఖిల గాండ్ల తెలుగుల సంక్షేమ సంఘం అనకాపల్లి శాఖ జనరల్ బాడీ సమావేశం జరిగింది. జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా గండేపల్లి వెంకటరావు, జనరల్ సెక్రటరీగా పాలిశెట్టి నూకేశ్వరరావు, ట్రెజరర్ రాజాపూడి కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్గా, కొమ్మనాపల్లి వాసుదేవరావు,ఎన్నేటి మహాలక్ష్మి, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా, గండేపల్లి శేషు పరదేశి నాయుడు జిల్లా యువజన అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీరితో పాటు 20 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

యాదవ సంఘం నూతన కార్యవర్గం

సబ్బవరం.: స్థానిక సీతారామ కల్యాణ మండపంలో అనకాపల్లి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు భరిణికాన సాయినాథరావు (బాబూరావు) ఆధ్వర్యంలో పెందుర్తి నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు ఉప్పిలి కనకరాజు అధ్యక్షతన ఆదివారం నియోజకవర్గ యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది.ఈ ఎన్నికల్లో రెండవసారి అధ్యక్షునిగా పెందుర్తి జెడ్‌పిటిసి సభ్యులు ఉప్పులి కనకరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సబ్బవరం చెందిన పల్లా కృష్ణ, వైస్ ప్రెసిడెంట్లుగా ఉమ్మి వెంకట్రావు, గొలగాని సత్యనారాయణ, కార్యదర్శులుగా నమ్మి నరసింగరావు, నంబరు రమణల కోశాధికారిగా కాగిత ఈశ్వరరావు అధికార ప్రతినిధిగా పల్లా సత్యనారాయణ ప్రచార కార్యదర్శిగా మొల్లి సత్తిబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పెందుర్తి పిఎసిఎస్ ఛైర్మన్ అయిత సింహాచలం, 88వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి ముత్యాలు, మూడు మండలాల అధ్యక్షులు కోన సోమేశ్వరరావు, చందక చలపతి,బంధం వెంకటరమణ, యాదవ్ సంఘం నాయకులు పల్ల తాతారావు, కోరాడ శ్రీనివాసరావు, పల్లా సన్యాసిరావు, పలువురు సర్పంచులు,ఎంపిటిసిలు, యాదవ పెద్దలు పాల్గొన్నారు.

అపూర్వ కలయిక

అనకాపల్లిలో కలుసుకున్న పూర్వవిద్యార్థులు

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక ఎఎంఎఎల్ హైస్కూల్ 1983-84 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం స్కూల్ ఆవరణలో ఘనంగా జరిగింది. కొణతాల రాంబాబు ఆధ్వర్యం 42 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భముగా పూర్వవిద్యార్థులంతా తాము చదువుకున్న హైస్కూల్లో ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ తమ చదువుకున్న స్కూలు గదులను, పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరికొకరు ఆత్మీయంగా గడిపారు. ఐఎఎస్‌గా ఉన్న సహచర విద్యార్థి ఎల్లపు రాజశేఖర్‌ను అభినందించారు.కార్యక్రమంలో పివి జగన్మోహన్ రావు, మద్దుల వేణు కుమార్, కొయిలాడ గంగాధర్, ఎం ధనుంజయ్, పీలా సోంబాబు, వర్మ పాల్గొన్నారు.

పరవాడ : మండలంలోని రావాడ పంచాయతీ, ధర్మరాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04బ్యాచ్ టెన్త్ పూర్వ విద్యార్థులు, అప్పట్లో వారికి విద్యను బోధించిన గురువులతో ఆదివారం పరవాడలోని మరిడిమాంబ కల్యాణమండపం సమీపంలో ఆత్మీయంగా కలుసుకున్నారు. పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఆటపాటలతో సందడి చేశారు. సహపంక్తి భోజనాలు చేశారు. తమకువిద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేఖ, శ్రీను మాస్టారు, జ్యోతి టీచర్, భారతి టీచర్, రఘు మాస్టర్, కామేశ్వరి టీచర్, జ్యోతి (హిందీ) టీచర్, నాగేశ్వరరావు, ఆదినారాయణ, రాజు, పూర్ణ, ప్రకాష్ మాస్టార్లను పూర్వ విద్యార్థులు ఏకమై సన్మానించారు.

పరవాడలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

కశింకోటలో సందడి చేస్తున్న పూర్వవిద్యార్థులు

కశింకోట:: కశింకోట జిల్లా పరిషత్ హైస్కూల్ 1990- 91 టెన్త్‌బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం బయ్యవరం శారదావనంలో ఘనంగా జరిగింది. 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సంఘటితంగా ఉండి సమాజ సేవ చేయాలని నిశ్చయించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన రెండు జాతీయస్థాయి కథల పోటీలలో బహుమతులు సాధించిన సహపూర్వ విద్యార్థి బొడ్డేడ బలరామస్వామిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దగ్గుపల్లి శివకుమార్, కలగా శివానందం, దాడి నాగేశ్వరరావు, కె. జోగారావు, పి. మురళి, వేగి శ్రీధర్, కర్రి పద్మనాభ్, కందుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పిఏసిఎస్ ఉద్యోగుల
సమస్యలను పరిష్కరిస్తా

సమావేశంలో మాట్లాడుతున్న డిసిసిబి చైర్మన్ తాతారావు

ప్రజాశక్తి -చోడవరం : జిల్లాలోని పిఏసిఎస్ ఉద్యోగులు సమస్యలు పరిష్కరిస్తామని డిసిసిబి చైర్మన్ కోన తాతారావు అన్నారు. ఆదివారం వెంకన్నపాలెం వద్ద పిఏసిఎస్ యూనియన్ సభ్యుల మహాజన సభ లో మాట్లాడుతూ, సహకార ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జిఒ 36 అమలు, సహకార ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్రూ. మూడు లక్షలకు చేస్తానని. 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఉద్యోగవిరమణ వయసు 62ఏళ్లకు పెంపు, ఇతర సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు. సమావేశంలో అనకాపల్లి జిల్లా పిఏసిఎస్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు బొడ్డేటి లక్ష్మణరావు. ప్రధాన కార్యదర్శి రమణ, ఉపాధ్యక్షులు గొంతెన అప్పారావు, లోవరాజు, బోర ఈశ్వరరావు, లక్ష్మణకుమార్. గౌరవాధ్యక్షులు నాగభూషణం, స్వామి జగన్, 250 మంది సహకార ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ ఆసుపత్రి అభివృద్ధి చర్యలు

400 పడకల స్థాయికి పెంపునకు కృషి

ఎంపీ సిఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

రూ1.80కోట్లతో డి-అడిక్షన్ సెంటర్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి- అనకాపల్లి రూరల్ : ఎన్‌టిఆర్ జిల్లా ఆసుపత్రిను 400 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని ఎంపీ సీఎం.రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. స్థలం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబును కోరామని, ఆసుపత్రి, పాఠశాలల అభివృద్ధికి పారిశ్రామికవేత్తల సహకారం అవసరన్నారు. ఆదివారం ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో ఆర్‌హెచ్‌ఐ మిగ్నేసిత ఇండియా లిమిటెడ్ సహకారంతో రూ.1.80 కోట్ల సిఎస్‌ఆర్ నిధులతో డి అడిక్షన్ సెంటర్, ఫీడింగ్ అండ్ వెయిటింగ్ హాల్, మార్చురీ బ్లాక్ లో మూడు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పేట వేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సౌకర్యాల కల్పనలో ఎన్‌టిఆర్ ఆసుపత్రి రూపురేఖలు మారపోయాయన్నారు. కొత్త సిటీ స్కాన్, తొమ్మిది పడకల డయాలసిస్ సెంటర్, రూ.1.20కోట్లతో బ్లడ్ ఫాస్మా సెంటర్ ఏర్పాటుతోపాటు ఎన్‌టిపిసి నిధులు రూ.48 లక్షలతో ప్రహరీ, పిపా స్కాన్, రూ.22 కోట్లతో క్రిటికల్ ట్రామాకేర్ సెంటర్ మంజూరయ్యాయన్నారు.

వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, పాల్గొన్న ఎంపీ రమేష్, ఎస్‌పి, ఇతర నేతలు

ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, సిఎస్‌ఆర్ నిధులిస్తున్న పరిశ్రమల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎస్‌పి తుహిన్‌సిన్హాతో కలిసి పల్స్‌పోలియోను ప్రారంభించారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, డిసిహెచ్‌ఎస్ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక దాడి రత్నాకర్, బిజెపి రాష్ట్ర నాయకులు సురేంద్ర మోహన్, 84వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చిన్నతల్లి నీలబాబు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ ఈర్ల శ్రీరామమూర్తి, బిజెపి నాయకులు పొన్నగంటి అప్పారావు, డిఎస్‌పి శ్రావణి, సిఐలు ప్రేమ్‌కుమార్, అశోక్‌కుమార్, వెంకటనారాయణ, స్వామి నాయుడు పాల్గొన్నారు

సిసి కెమెరాల నిఘాతో నేరనియంత్రణ

సిసి కెమెరాల నిఘాతో పట్టణంలో నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మహిళల భద్రతకు అవసరమైన చర్యలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా పట్టణంలో 80సిసి కెమెరాల ఏర్పాటుతోపాటు వాటిని నియంత్రణకు ఆత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌రూంను ఆదివారం ప్రారంభించారు. మహిళల భద్రతకు ప్రత్యేకంగాఎంపి సిఎం .రమేష్ నిధులతో పోలీసులకు సమకూర్చిన స్కారియో వాహనాన్ని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జెండా ఊపి ప్రారంభించారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని ఎం.అలమండ గ్రామ ప్రధాన రహదారి పునర్నిర్మాణ పనులకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శంకుస్థాపన చేశారు. కొన్నేళ్లుగా నిర్వహణ, మరమ్మతులు లేక పూర్తిగా ధ్వంసమైన రోడ్డుతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే బండారు, ఆర్‌అండ్‌బి శాఖ ద్వారా వేచలం, వారాడ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు3,కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. ఆదివారం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం జలజీవన్ మిషన్ పథకం కింద గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకును ఎమ్మెల్యే ప్రారంభించారు. అభివృద్ధి

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారు

పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామనితెలిపారు. కార్యక్రమం లో మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్రునాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, పిఏసిఎస్,అధ్యక్షులు గొర్రె గోవింద, సూ రెడ్డి నానాజీ, కాళ్ల ఈశ్వరరావు, పోతల మహేష్, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

దీక్షితుల అగ్రహారంలో విలీనం చేయండి

ప్రజాశక్తి- కె.కోటపాడు: మండలంలోని పిండ్రంగి పంచాయతీ శివారు దీక్షితులపాలెం గ్రామాన్ని పక్కనే ఉన్న దీక్షితులఅగ్రహారం పంచాయతీలో విలీనం చేయాలని ఇరు గ్రామాల తరపున పలువురు ప్రతినిధులు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తికి ఆదివారం వినతి పత్రం అందచేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి,. తనవంతు ప్రయత్నం చేస్తానని వాగ్దానం చేశారు దీక్షితులపాలెం నుండి పిండ్రంగి గ్రామ పంచాయతీ కార్యాలయానికి సుమారు 5కిలోమీటర్లు దూరంలో ఉందన్నారు. దీక్షితుల అగ్రహారం, దీక్షితులపాలెం గ్రామాలు పక్కపక్కనే ఉండడంతోపాటు ఉభయ గ్రామాలకు మధ్య రోడ్డు ఉందన్నారు. పిండ్రంగి గ్రామపంచాయతీ కార్యాలయం ఈ ఏడాది సెప్టెంబర్ 17వ తేదీన దీక్షితులఅగ్రహారం-దీక్షితులపాలెం గ్రామసభల తీర్మానం చేసినట్లు వివరించారు. వినతి పత్రం అందించిన గ్రామస్తులతోపాటు దీక్షితులఅగ్రహారం టీడీపీ అధ్యక్షులు లెక్కల నాయుడు,ఉప సర్పంచ్ అమ్మతల్లినాయుడు, గ్రామ పెద్దలు లెక్కల రాము, వేచలపు శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ అవుగడ్డ సోంబాబు ఉన్నారు. ఎమ్మెల్యే బండారు తో పాటు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేష్, టీడీపీ సీనియర్ నాయకులు సబ్బవరపు రామునాయుడు ఉన్నారు.

పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

- రాష్ట్రస్థాయి యువ పారిశ్రామిక వేత్తల సదస్సులో జాగృతి ఎండీ సుజాత

జ్యోతిప్రజ్వళనతో సదస్సు ప్రారంభిస్తున్న జాగృతి ఎండీ

ప్రజాశక్తి- సబ్బవరం : పరిశ్రమల స్థాపనకు . యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని జాగృతి ఎండి కందర్ప సుజాత. పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జాగృతి స్వచ్ఛందసంస్థలో సైడా జోనల్ డైరెక్టర్ ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి యువ పారిశ్రామికవేత్తల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాగృతి మేనేజింగ్ డైరెక్టర్ కందరపు సుజాత , గీత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వై గీత శ్రీకాంత్ మాట్లాడుతూ నూతన పరిశ్రమలకు యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలన్నారు. వాణిజ్య వ్యాపారాల మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. అలాగే వ్యాపార ఆలోచనలు విలువైన వ్యాపార పరిశ్రమల స్థాపనలో రాణించిన 20 మంది వ్యాపారవేత్తలను ఎంపిక చేసి వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జాగృతి సిఇఒ కెఎల్ఎన్ మౌక్తిక, ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్, బి. నరేష్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ వెంకట సీతబాబు, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ జె శ్రీకాంత్, ఎం సరస్వతి, జోగినాయుడు పలు జిల్లాల నుండి వివిధ రంగాలకు చెందిన 130 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు

గిరిజనుల వలలో అరుదైన చేప

ప్రజాశక్తి-సీలేరు: ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు బలిమెల రిజర్వాయర్‌లో అరుదైన దోబీ జాతికి చెందిన చేప గిరిజనుల వలకి చిక్కింది. గిరిజనులు జీవనోపాధికి ఎన్నో ఏళ్లగా బలిమెల రిజర్వాయర్లో చేపల వేట చేస్తున్నారు. ఆదివారం గిరిజనులు చేపల వేటకు వెళ్లగా వలకు 55 కేజీలు బరువు గల అరుదైన చేప లభ్యం కావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి చేపలు అరుదుగా లభ్యం అవుతుంటాయని గిరిజనులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న సీలేరు బాలాజీ లాడ్జి ఓనర్ నక్క జ్ఞానేశ్వర రావు ఆసక్తి కనబరిచి15,000కి కొనుగోలు చేశారు. చేపను చూసేందుకు ప్రజలు ఎగబడ్డారు.

జీవాలకు సొంత వైద్యమే దిక్కు

- పశు వైద్యులుగా పెంపకదారులు
- వైద్యసేవలపై పెదవి విరుపు
- ఆసుపత్రికి వెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన

నేతవానిపాలెంలో మేకలకు ఇంజిక్షన్ చేస్తున్న పెంపకందారుడు చిన్న

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : వైద్యులు, సిబ్బంది ఉన్నా పశువులకు వైద్యం అందని పరిస్థితి ఉంది. దీంతో పెంపకందారులే వైద్యులుగా అవతారమెత్తి గొర్రెలు మేకలకు సొంతంగా వైద్యం చేసుకుంటున్నారు. గొర్రెలు మేకలకు ఏ మాత్రం అనారోగ్యం వచ్చిన సొంతంగా మందులు కొనుగోలు చేసి, వాటిని జీవాలకు ఇచ్చి బతికించుకకుంటున్నామని పెంపకందారులు వాపోతున్నారు. బుచ్చయ్య పేట మండల కేంద్రంలో పశువైద్య సేవలపై పెదవి విరుస్తున్నారు.

బుచ్చయ్యపేట పశు వైద్య కేంద్రం పరిధిలోని పలు గ్రామాల్లో గొర్రెలు మేకలు అధికంగా పెంచుతున్నారు. కొద్దిరోజులుగా గొర్రెలు మేకలకు డెక్క వాపు, జలుబులు, జ్వరాలు, తదితర అనారోగ్య సమస్య తలెత్తాయి. బుచ్చయ్యపేట శివారు నేతవాణిపాలెం, కండిపూడి, పెద్దమదిన తదితర గ్రామాల్లో గల వందలాది గొర్రెలు మేకలు అనారోగ్యం బారిన పడ్డాయి. బుచ్చయ్యపేట పశు వైద్యశాలలో సంప్రదించినా ఏమాత్రం ఉపయోగం లేదని పలువురు రైతులు వాపోయారు. గొర్రెలు మేకలకు కాళ్లపై డెక్కలు ఊడిపోయి పురుగులు పట్టినా, ఇక్కడ వైద్యం చేయటం లేదని మందులు ఇవ్వడం లేదని నేతవానిపాలెం గ్రామానికి చెందిన మేకల పెంపకందారులు వాపోయారు.

దీంతో వడ్డాది చోడవరం తాళ్లపాలెం తదితర ప్రాంతాలలో వేలాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రైవేట్‌గా మందులు కొనుగోలు చేసి సొంతంగా వైద్యం చేసుకుంటున్నామని నేతవానిపాలెం గ్రామానికి చెందిన బర్నికాన చిన్న వాపోయాడు. నెల రోజులలో జీవాల వైద్యానికి రూ. 13 వేలు ఖర్చుపెట్టి మందులు తాళ్లపాలెంలో కొనుగోలు చేసినట్లు తెలిపారు. మందులు కొనుగోలు చేసుకుని సొంతంగా గానే వైద్యం చేసుకున్నట్లు తెలిపారు. మేకలకు పుండ్లు క్లీనింగ్ చేసుకోవడానికి మందు అడిగినా లేవంటున్నారని వియ్యపు గంగరాజు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని, గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడు తున్న జీవాలు, పాడిపశువులకు అవసరమైన వెద్యసేవలు అందించేలా చర్యలు చేపట్టి, పెంపకందారులకు ఆర్థికభారం, భరోసానివ్వాలని కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారుల వివరణ, స్పందన తెలియాలి.

మందులు అడిగినా లేవన్నారు

మేకలకు అనారోగ్యంగా ఉందని బుచ్చయ్యపేట పశువుల ఆసుపత్రికి వెళ్లి అడిగితే పలుమార్లు మందులు అడిగినా లేవన్నారు. జీవాలకు వైద్యం చేయాలని కోరినా పట్టించుకోదు.

- బర్నికాన రమణ, మేకల పెంపకం దారుడు, నేతవాణిపాలెం

వాడవాడలా పల్స్‌పోలియో

అనకాపల్లిలో పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కొణతాల

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని పలు గ్రామాల్లో వైద్య సిబ్బంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. శ్రీరాంపురం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్యామ్ కుమార్ పాల్గొని పోలియో చుక్కలను చిన్నారులకు వేశారు.తెలుగుదేశం మండల పార్టీ మాజీ మండల అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ సర్పంచ్ కసిపల్లి బుజ్జి, బిజెపి రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాసరావు, జోగంపేట మాజీ సర్పంచ్ సుర్ల సీతారామమూర్తి పాల్గొన్నారు.

ఏఎల్.పురం మేజర్ పంచాయతీలోని స్థానిక ఎంపీపీ పాఠశాలలో సర్పంచ్ లోచల సుజాత చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ బి.వి.సత్యనారాయణరావు, అంగన్వాడీ టీచర్ జీ.రాజకుమారి, ఆశా వర్కర్లు లక్ష్మి పాల్గొన్నారు.

చీడికాడ: నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో మేలు చేస్తాయని చీడికాడ ప్రభుత్వ వైద్యాధికారులు సునీల్ కుమార్, మురళీకష్ణ అన్నారు. మండల కేంద్రంలో వైద్యాధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.

రావికమతం: కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో 1938 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశామని పి.హెచ్.సి వైద్యాధికారిణి సురేఖ తెలిపారు.ఈనెల 22,23 తేదీలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆరోగ్య విస్తరణ అధికారి పాతాళ రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పలువురు ఉన్నారు.

మాడుగుల: మండలంలోని ఒమ్మలి గ్రామంలో పోలియో చుక్కలను టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నందారపు సన్యాసిరావు వేశారు. ఒమ్మలి సర్పంచి సింహచలంనాయుడు హాజరయ్యారు. మండలం వ్యాప్తంగా 26 పోలింగ్ కేంద్రాల ద్వారా సుమారుగా 3 వేలకు పైగా పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని వైద్యాధికారులు తెలిపారు.

అనకాపల్లి : ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో ఆదివారం పల్స్ పోలియోను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రారంభించి, చిన్నారికి పోలియో చుక్కలు వేశారు. డిఎంహెచ్ఒ డాక్టర్ హైమావతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పాల్గొని పోలియో చుక్కలు వేశారు. మండలంలోని తుమ్మపాల గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి) పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. జెడ్‌పి హైస్కూల్ కమిటీ చైర్మన్ పెతకంశెట్టి బలరాం, గొంతిన శ్రీనివాసరావు, పీలా బుజ్జి, మార్టూరు జగ్గారావు పాల్గొన్నారు.

కశింకోట : స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద పోలియో కేంద్రంలో డిఎంహెచ్ఒ డాక్టర్ హైమావతి పాల్గొని పోలియో చుక్కలు వేశారు. వైద్యాధికారి యశోధ, ఎంపిహెచ్ఇఒ సత్యనారాయణ, మణిభూషణ్ పాల్గొన్నారు. కశింకోట పిహెచ్‌సి వైద్యాధికారి తిరుపతిరావు, ఉగ్గినపాలెంలో డాక్టర్ మనీషా, ఆధ్వర్యంలో వైస్ ఎంపిపి పెంటకోట శ్రీనుజ్యోతి పోలియో చుక్కలు వేశారు. పరవాడ పాలెంలో సర్పంచ్ బలిజి మంగ ముసిలినాయడు, విస్సన్నపేటలో చిదిరెడ్డి వెంకటేశ్వ రావు, జమోదులుపాలె లో సర్పంచ్ కరక శేషు రాజ్యలక్ష్మి పోలియో చుక్కలు వేశారు

కె. కోటపాడు. : చౌడువాడ పిహెచ్‌సిలో 97శాతం పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ కెఎం నాయుడు డాక్టర్ రామచైతన్య తెలిపారు.గుంటపల్లిలో జనసేన నాయకులు పల్లి దుర్గారావు పోలియో చుక్కలు వేశారు.

పాయకరావుపేట: మండలంలోని గుంటపల్లి గ్రామంలో జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు పల్స్‌పోలియోలో పాల్గొన్నారు ఎంఎల్‌హెచ్‌ఓ, సూపర్వైజర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని బుచ్చయ్యపేట తురకలపూడి పిహెచ్‌సిల పరిధిలో వైద్యాధికారుల డాక్టర్ వెంకటకృష్ణ, డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేశారు.

పాయకరావుపేట : మండలంలోని శ్రీరాంపురం సచివాలయం వద్ద సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఎఎన్‌ఎం నెలపర్తి వెంకట లక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యలమంచిలి టౌన్ :పురుషోత్తపురంలో ఎంపిపి రాజన శేషు, పోతిరెడ్డిపాలెంలో సర్పంచ్ ఐసన్యాసి నాయుడు, లైన్ కోత్తురులో మాజీ సర్పంచ్ ఎల్.లోవరాజు, యర్రవరంలో కారణం రవికుమార్ పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.

సబ్బవరం : సబ్బవరం పిహెచ్‌సిలో 37 కేంద్రాల ద్వారా 3016 లక్ష్యంగా 2940 మందికి అనగా 97.4శాతం పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర ఎస్ఎన్ఆర్.చక్రవర్తి తెలిపారు. మిగిలిన వాళ్లందరికీ సోమ,మంగళవారాల్లో కవర్ చేస్తామన్నారు.

వడ్డాది : బంగారుమెట్ట, పూడి ఎల్.సింగవరం, విజయరామరాజుపేట గ్రామాలలో పల్స్ పోలియో విజయవంతంగా నిర్వహించారు వడ్డాదిలో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు చిన్నారులకు పోలియో చుక్కలను డాక్టర్ రమ్య మాధవీలత, ఎల్‌టి శ్రీనివాస్ పాల్గొన్నారు

కొమ్మాది: జివిఎంసి 5వ వార్డు పరిధి రాజీవ్ గృహకల్ప కాలనీ, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, శారదానగర్, బొట్టవానిపాలెం ప్రాంతాలలో కార్పొరేటర్ మెంబర్ మొల్లి హేమలత చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

మధురవాడ : మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లాల రీజనల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రాధారాణి ఆదివారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ దీపికా దేవి, పరమేశ్వరరావు, వి.వీరబ్రహ్మం పాల్గొన్నారు. 5, 7 వార్డుల పరిధిలోని కేంద్రాల్లో ఆయా కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిళ్లా మంగమ్మ పోలియో చుక్కలు వేశారు.

సీతమ్మధార : జివిఎంసి 46వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో

గొలుగొండలో..

మధురవాడలో పోలియో చుక్కలు వేస్తున్న రాధారాణి

పిల్లలకు డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో సేనాపతి అప్పారావు, బలిరెడ్డి గోవిందరాజు, కె.చిన్న పాల్గొన్నారు. 26వ వార్డులో కార్పొరేటర్ ముక్క శ్రావణి, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. 25వ వార్డులో కార్పొరేటర్ సారిపల్లి గోవింద్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

తగరపువలస : జివిఎంసి 2వ వార్డు పరిధి చిల్లపేట, సంతపేట ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన పోలియో కేంద్రాల్లో నీలపు శంకరరెడ్డి పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో మేసాల సత్యనారాయణ, నలం నాగేశ్వరరావు, శేషు పాల్గొన్నారు.

ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీలో పల్స్ పోలియో కార్యక్రమంలో టిడిపి నాయకులు ఒమ్మి అప్పలరాజు, ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పోలారావు తదితరులు పాల్గొన్నారు. 10వ వార్డు పరిధి రవీంద్రనగర్, ఎస్ఐజి నగర్, ఇందిరానగర్, ఆదర్శనగర్ ప్రాంతాల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాల్లో కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీరాజశేఖర్, గాడు అప్పలనాయుడు, మద్దిల రాజేష్ పాల్గొన్నారు. 11వ వార్డు బాలాజీనగర్ పరిధి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల డైరెక్టర్ ముగడ రాజారావు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, లలితాదేవి పాల్గొన్నారు. 13వ వార్డు పరిధిలో యుపిహెచ్‌సి ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, ఏడువాక సన్యాసిరావు, డాక్టర్ కిరణ్ పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని 22 గ్రామపంచాయతీల పరిధిలో ప్రత్యేక పల్స్ పోలియో శిబిరాలు నిర్వహించారు. ఇటుక బట్టీలు, బస్టాపుల్లోనూ ప్రత్యేక వాహనాల ద్వారా పోలియో చుక్కలు వేశారు. పద్మనాభంలో స్థానిక ఎంపిపి కె.రాంబాబు, అయినాడ గ్రామంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కె.లీలావతి పోలియో చుక్కలు వేశారు.

గోపాలపట్నం : పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పిల్లలకు ప్రభుత్వ విప్ గణబాబు పోలియో చుక్కలు వేశారు.

ఆనందపురం: ఆనందపురం మండల వ్యాప్తంగా 46 బృందాలుగా ఏర్పడి 3,269 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ షబీనా భాను తెలిపారు. డాక్టర్ షబీనా భాను 19 కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉమావతి, డాక్టర్ శైలజ పాల్గొన్నారు.

విశాఖపట్నం : మర్రిపాలెం గౌరీ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ దివ్య పోలియో చుక్కలు వేశారు.

ఎంవిపి.కాలనీ : కెఆర్‌ఎం కాలనీ రామాలయం వద్ద జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అవేర్‌నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్లబండ్ల పోటీలు

ప్రజాశక్తి-చీడికాడ:మండలం చుక్కపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గ్రామ సర్పంచ్ మజ్జి లక్షణమ్మ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు జండా ఊపి ఎడ్లబండ్ల పరుగు పందాలను ప్రారంభించారు ఈ పోటీల్లో తూర్పుగోదావరి, విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలకు సంబంధించిన 27 జట్ల బండ్లు పాల్గొన్నారు. వీటిని ప్రజలు ఆశక్తిగా తిలకించారు.

పరుగు పెడుతున్న ఎడ్ల బండి

వెంకన్నను దర్శించుకుంటున్న భక్తులు

వైభవంగా ధనుర్మాసోత్సవాలు

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాసోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాజాధిరాజ వాహనంలో పురవీధుల్లో ఊరేగుతూ శ్రీనివాసుడు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి ,భూదేవి సమేత వెంకన్న ఉత్సవమూర్తులను రాజాధిరాజా వాహనం, గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తిని పల్లకీలోను అధిష్టింప చేసి మాడవీధుల్లో అర్చక బృందం ఆధ్వర్యంలో తిరువీధి సేవ నిర్వహించారు. స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, అర్చకులు సంఘర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, నండూరిరాజ గోపాలాచార్యులు, పవన్, ఆలయ ఇన్ స్పెక్టర్ కూర్మేశ్వరరావు, శివాలయం మాజీ చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు దవరసింగి సన్యాసిరావు (బాబ్జి), రేజేటి సింగరాచార్యులు, ఈశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

మత్స్యకారులతో మాట్లాడతున్న నాయకులు

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-నక్కపల్లి:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత హామీ మేరకు మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన ఆందోళన శిబిరం వద్ద టెంట్‌ను ఆదివారం మత్స్యకారులు తొలగించారు. కసింకోట మండలం తాళ్లపాలెం గ్రామంలో స్వర్ణాంధ్ర - స్వఛ్చాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాజయ్యపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు కలిశారు. బల్క్ డ్రగ్ ఏర్పాటు చేయడంతో మత్స్యకారులకు జరుగు నష్టాన్ని, హెటిరో కంపెనీతో పడుతున్న ఇబ్బందులను మత్స్యకారులు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు.సీఎంకు మత్స్యకారులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ అందుబాటులో ఉంటారని, ప్రాధాన్యత ప్రకారం డిమాండ్లను పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం మత్స్యకారులు గ్రామంలో సమావేశం అయ్యారు. సీఎం చంద్రబాబు నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత ఇచ్చిన హామీను గ్రామస్తులకు తెలియజేశారు. డి.ఎస్.పి శ్రీనివాసరావు, సీఐ మురళి, పలువురు సిఐలు గ్రామస్తులతో మాట్లాడారు. ఈ మేరకు గ్రామస్తులు నిర్ణయం తీసుకుని టెంట్‌ను తొలగించారు.

శ్రమదానంతో మట్టి రోడ్డు పనులు

ప్రజాశక్తి -అనంతగిరి: మండలంలోని పెదకొట పంచాయతీ పరిధి తోంకోటలో మట్టి రోడ్డు పనులను గిరిజనులు స్వచ్ఛందంగా శ్రమధానంతో చేపట్టారు. మట్టి రోడ్డును పూడ్చి వేసే పనులు చేపట్టారు. మండలంలోని గత రెండు మూడు దఫాలుగా సంభవించిన పలు తుపానుల కారణంగా మట్టి రోడ్డు అంతా గోతులు మయంగా ఏర్పడడమే కాకుండా రాళ్లు తేలాయి. కాలినడకన, బైక్, ఇతర 108 అంబులెన్స్ వంటి వాహనాలు తిరుగలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఆ గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజనులు మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. రోడ్లు ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టాలని గ్రామస్తులు వెంకట్, కె.దేముడు, పి.నారాయణరావు తెలిపారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో అర్ల

- అస్తవ్యస్త రహదారితో అవస్థలు - పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం లేక ఇబ్బంది పడుతున్న పిల్లలు

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని అర్ల పంచాయతీ అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉంది. 2020 సంవత్సరంలో ఈ పంచాయతీ ఏర్పాటు అయింది. గిరిజన గ్రామాలైన అర్ల, గుర్రాలబయలు, గదబపాలెం, లోసింగి, కొత్తలోసింగి, నీలబంద, పెదగరువు, పిత్రిగెడ్డలో 680 మంది జనాభా నివసిస్తున్నారు. పంచాయతీ కార్యాలయం లేదు. లోసింగి, కొత్తలోసింగి, నీలిబంద, పెదగరువు, పిత్రిగెడ్డ గ్రామాలకు పాఠశాల లేదు. అంగన్వాడీ సెంటర్ లేదు. అర్ల, గుర్రాలబయలులో అంగన్‌వాడీ సెంటర్స్, స్కూల్స్ ఉన్నాయి. ఆరు నెలల క్రితం జిల్లా విద్యాశాఖా అధికారి ఈ గ్రామాలను సందర్శించి పాఠశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఐసిడిఎస్ పిఒ ఈ ప్రాంతాన్ని సందర్శించి అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు

ఐదు సంవత్సరాల పైబడబిన పిల్లలు 30 మంది ఉన్నారు. వీరంతా సుమారు 3కిలో మీటర్లు నడిచి కొంత మీద నుండి రత్నంపేట పంచాయతీ శివారు గ్రామం వైబి.పట్నం వచ్చి చదువును అభ్యసిస్తున్నారు. ఐదు సంవత్సరాల లోపు వారు 25 మంది ఉన్నారు. అంగన్వాడీ కేంద్రం లేక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ గ్రామాలకు రోడ్డు సదుపాయం లేక కొంత మీద నుండి రాళ్లపై నడిచే పరిస్థితి ఉండేది. గత ఏడాది కూటమి ప్రభుత్వం వచ్చాన తారురోడ్డు వేయుటకు నిధులు మంజూరు చేశారు. అర్ల నుండి పిత్రిగెడ్డ, వైబి.పట్నం నుండి లోసింగి వరకు సుమారు 6కోట్ల 60లక్షల బిటి రోడ్డుకు మంజూరు కాగా మెటల్ రోడ్డు వేశారు. ఈ ఏడాది కురిసిన వర్షాలకు ఆ రోడ్లు కొట్టుకుపోయింది. జిల్లా అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి బిటి రోడ్డును నిర్మించి రహదారి సమస్య పరిష్కరించాలని, అలాగే పాఠశాలను, అంగన్వాడీ, అర్ల పంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు. రోడ్డు వర్షాలకు కొట్టుకు పోవడంతో లోసింగి గ్రామంలో ఇళ్లు మంజూరైనా నిర్మాణంనకు అవసరమైన సామగ్రిని తెచ్చుకొనుటకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అర్ల పంచాయతీని అభివృద్ధి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మంట కాగుతున్న యువకులు

చలితో గజ గజ

ప్రజాశక్తి-నక్కపల్లి:చలి తీవ్రతకు ప్రజలు గజగజ వణుకుతున్నారు. ఎన్నడూ లేని విధంగా పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడం, శీతల గాలులు తీవ్రత పెరగడం, మంచు విపరీతంగా కురవడంతో వాతావరణమంతా చల్లగా మార్పు చెందింది. దీంతో అన్ని వయస్సుల వారు చలికి ఇబ్బందులు పడుతున్నారు. బైకులపై ప్రయాణం సాగించేవారు చలిని తట్టుకునేందుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని ప్రయాణాలు సాగిస్తున్నారు.పగలు, రాత్రి అని తేడా లేకుండా మంచు కురవడం, చలి తీవ్రత పెరగడంతో దగ్గు , రొంపలతో అవస్థలు పడుతున్నారు. చలి పెరగడంతో జనం బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల నుండి పెద్దల వరకు చలిమంటలు వేసుకుని ఉపశమనం పొందుతున్నారు.

మాట్లాడుతున్న కొండలరావు

మహాత్మా గాంధీ పేరు మార్పు తగదు

కాంగ్రెస్ పార్టీ నేత కొండలరావు

ప్రజాశక్తి-మాడుగుల:మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టానికి గాంధీ పేరు మార్చడం చాలా దారణమని నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇంచార్జి పడాల కొండలరావు అన్నారు. మాడుగులలో శనివారం సాయంత్రం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మగాంధీ పేరు తీయడం అన్యాయమన్నారు. దేశానికి మహాత్మ చేసిన సేవలు ఎన్నో ఉన్నాయన్నారు. ఆయన చేసిన త్యాగాలు అందరికి తెలిసినవేనని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అనేక దారుణాలకు ఒడికడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసు, రాజు, పిల్లా అప్పారావు, కాంగ్రెసు నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న గ్రామప్రజలు

మాడుగులలో సమస్యలపై సమీక్ష

ప్రజాశక్తి మాడుగుల:మాడుగుల గ్రామాభివృద్దే లక్ష్యంగా మాడుగుల యువత ముందుకు అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం దేవి ఆడిటోరియంలో గ్రామస్తులతో జనసేన సంయుక్త కార్యదర్శి రొబ్బా మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న సమస్యలు అయిన ఆసుపత్రిలో వైద్యుల కొరత, నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణం, పలు వార్డుల్లో డ్రైనేజీ ఇలా పలు సమస్యలను గ్రామ ప్రజల నుంచి తెలుసుకొని చర్చించారు. అనంతరం ఈ సమస్యలపై మండల స్థాయి, జిల్లా అధికారులకు వినతపత్రాలు అందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా శనివారం ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుని కూడా ప్రత్యేకంగా కలసి సమస్యలను వివరించడం జరిగిందన్నారు.

ప్రారంభానికి నోచని పోలీస్ స్టేషన్ భవనాలు

కేడీ పేట పోలీస్ స్టేషన్

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని గొలుగొండ, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ భవనాలు ప్రారంభానికి నోచుకోలేదు. గొలుగొండ మండలం గొలుగొండ, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్లకు నూతన భవనాల నిర్మాణానికి 2018లో శంకుస్థాపన జరిగింది. ఒక్కో భవనానికి రూ.2.5 కోట్ల చొప్పున అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసింది. గొలుగొండ పోలీస్‌స్టేషన్ భవనాన్ని రెండేళ్ల క్రితం, కృష్ణదేవిపేట భవనాన్ని పది నెలల క్రితం పూర్తి చేశారు. వీటి ప్రారంభోత్సవానికి రెండు సార్లు ముహుర్తం పెట్టారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి గొలుగొండ, కృష్ణదేవిపేటల్లో నిర్మించిన పోలీస్ స్టేషన్ల నూతన భవనాలను ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బంది, స్థానికులు కోరుతున్నారు.

గొలుగొండ పోలీస్ స్టేషన్

సంక్రాంతికి పిఆర్‌సి ప్రకటించాలి

మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్

ప్రజాశక్తి-అనకాపల్లి : సంక్రాంతి 2026 నాటికి ప్రభుత్వం పిఆర్‌సి ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సుర్ల మురళీమోహన్ డిమాండ్ చేశారు. ఆదివారం అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సభలో మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులంతా పిఆర్‌పిసి కోసం ఎదురుచూస్తున్నారని, వారికి సంక్రాంతి కానుకగా దీన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి గడువు 2023 జూన్ నెలతో ముగిసిందని,కన పభుత్వం వెంటనే పిఆర్‌సి కమిషనర్‌ను ని నియమించాలని కోరారు. ఈలోగా మధ్యంతర భృతినిసంక్రాంతికి ప్రకటించాలని కోరారు పెండింగ్‌లో ఉన్న మూడు డిఎలు ప్రకటించా లన్నారు..జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి మాట్లాడుతూ బోధనకు సంబంధం లేని కార్యక్రమాలు పాఠశాలల్లో అమలు చేయరాదని ప్రభుత్వాన్ని కోరారు. ప్రవేట్ పాఠశాలల్లో లేని బోధనేతర కార్యక్ర మాలు ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, గౌరవ అధ్యక్షులు పంపనబోయిన వెంకటరావు, సహాధ్యక్షులు రొంగలి అక్కునాయుడు, జిల్లా కోశాధికారి జోగా రాజేష్, జిల్లా కార్యదర్శులు జిఎస్ ప్రకాష్, రమేష్, శేషు కుమార్, చైతన్య, రాష్ట్ర కౌన్సిలర్లు ఎల్లయ్య బాబు, గేదెల శాంతిదేవి, మారిశెట్టి వెంకటప్పారావు, అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నడక పోటీలో రామారావు ప్రతిభ

రామారావును అభినందిస్తున్న వాకర్స్

ప్రజాశక్తి-. అనకాపల్లి : వాకర్స్ ఇంటర్నేషనల్ 40వ కన్వెన్షన్ లో అనకాపల్లి వాకర్ ఎంటి రామారావు 70ఏళ్ల విభాగంలో విశాఖపట్నం ఆర్కే బీచ్ నుండి వైఎంసిఎ వరకు నడక పోటీల్లో ప్రథమ స్థానం పొందారు. అతనికి వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఎం.ప్రభావతి, కుబేర్ డోనర్ కమల్ బైడ్ మెమొంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా రామారావునుఅనకాపల్లి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు రాపేటి నారాయణ రావు, కార్యదర్శి వై .శివ, కోశాధికారి కెవివి సత్యనారాయణ ఇతర సభ్యులు అభినందించారు.

టిడిపి జిల్లా అధ్యక్షునికి అభినందన

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా మరొకసారి ఎన్నికైన బత్తుల తాతయ్యబాబుకు అభినందనలు వెల్లువెత్తున్నాయి. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

కశింకోట: టిడిపి జిల్లా అధ్యక్షునిగా మరోసారి ఎన్నికైన బత్తుల తాతయబాబుకు టీడీపీ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె బాబర్ శుభాకాంక్షలు తెలిపారు, పార్టీ జిల్లా బాధ్యత సమర్థవంతంగా నిర్వహించి పదవి వన్నె తెచ్చి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

వడ్డాదిలో టిడిపి శ్రేణులు సంబరాలు

వడ్డాది : టిడిపి జిల్లాఅధ్యక్షుడిగా వడ్డాదికి చెందిన బత్తుల తాతయ్యబాబును మరోమారు నియమించడంతో ఆయన స్వగ్రామంలో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదివారం ప్రకటించిన జాబితాలో జిల్లా అధ్యక్షుడిగా తాతయ్య బాబు, ప్రధాన కార్యదర్శిగా లాలం కాసినాయుడుకు చోటు దక్కింది. దీంతో పిఎసిఎస్ చైర్మన్ దొండా నరేష్ ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు కేకు కట్‌చేసి, స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు..తాతయ్య బాబు సారథ్యంలో జిల్లాలో టిడిపి మరింత బలోపేతం అవుతుందని .సాయం శేషు, తలారి శంకర్, ఏ కనక, ముత్యాల సూరిబాబు, గురుమూర్తి, బిజెపి నేత చినవెంకయ్య దొర, ఆకాంక్షించారు

బత్తుల తాతయ్యబాబుకు స్వీట్ తినిపిస్తున్న పీలా